# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు పత్రిక

సంపుటి :02 సంచిక :50 శనివారం 15-11-2025 పేజీలు:4 వెల:2/-

Website:- https://www.crimecounter.in/



క్రైమ్ కౌంటర్ News

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

రిపోర్టర్లు కావలెను

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


## జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా..





విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్సిల్ స్లేట్స్ అందించిన... వెటర్నరీ డాక్టర్ నాగరాజ్...

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి: - కల్వకుర్తి పట్టణంలోని విద్యానగర్ కాలనీలో ఉన్న మండల పరిషత్ విద్యార్థిని విద్యార్థులకు జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా మండల పరిషత్ పాఠశాలలో చదువుతున్న చిన్నారులకు నోట్ బుక్స్. పెన్సిల్. స్లేట్స్ (పలకలు) విద్యార్థినీ విద్యార్థులకు వెటర్నరీ డాక్టర్ నాగరాజ్ అందించారు. డాక్టర్ నాగరాజ్. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.... చాచా నెహ్రు పుట్టినరోజు సందర్భంగా చిన్నారులతో కలిసి ఇలాంటి మంచి కార్యక్రమం చేయడం. చాలా సంతోషకరంగా ఉ ందని. భవిష్యత్తులో మీరు కూడా ఉన్నత స్థాయిలో గుర్తింపు తెచ్చుకొని ఐఏఎస్ .ఐపీఎస్ . డాక్టర్స్ స్థాయిలో రాణించాలి అని . దేశవ్యాప్తంగా నవంబర్ 14 అంటేనే ఇది చిల్డ్రన్స్ డే చిల్డ్రన్స్ ఆటపాటలతో ఆహ్లాదకరంగా జరుపుకునే గొప్ప పండగ అంటేనే చాచా నెహ్రు పుట్టినరోజు అని దేశ చరిత్రలోనే ఒక మైలురాయి అని ఇందులో భాగం పంచుకోవడం మాకు చాలా సంతోషకరంగా ఉందని మరొకసారి చిన్నారులకు చాచా నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ఎం చందన. శివ. జె ఎస్ ప్రసాద్. జర్నలిస్ట్ శేఖర్ పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ గడ్డపై కాంగ్రెస్ జెండా..



హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత రెండో స్థానంలో నిలవగా.. బీజేపీ డిపాజిట్ కోల్పోయింది. కౌంటింగ్ ప్రారంభంలో హెూరాహెూరీ పోరు తప్పదని అనిపించిన.. రెండో రౌండ్ నుంచి పూర్తిగా కాంగ్రెస్ వైపు ఏకపక్షంగా మారింది. బీఆర్ఎస్ బలంగా ఉన్న ప్రాంతాల్లో కూడా నవీన్ యాదవ్ స్పష్టమైన ఆధిక్యం ప్రదర్శించి విజయం సాధించారు. దీంతో కాంగ్రెస్ శ్రేణులు గెలుపు సంబరాలు మ్నెదలుపెట్టాయి. హైదరాబాద్ జూబ్లీహిల్స్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగిరింది. ఉప ఎన్నికలో హస్తం పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 24,729 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. నవీన్ యాదవ్‌కు 98,988 ఓట్లు రాగా.. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత 74259 ఓట్లతో రెండో స్థానంతో సరిపెట్టుకున్నారు. బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డి 17061 ఓట్లతో డిపాటిజ్ కోల్పోయారు. కౌంటింగ్ ప్రారంభంలో పోటీ అత్యంత హెూరాహెూరీగా సాగుతుందని అందరూ భావించినప్పటికీ.. రెండో రౌండ్ నుంచి ఫలితం అనూహ్యంగా కాంగ్రెస్ వైపు ఏకపక్షంగా మారింది. మొదట జరిగిన పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపులో కాంగ్రెస్ పార్టీ కేవలం నాలుగు ఓట్ల స్వల్ప ఆధిక్యం మాత్రమే కనబరిచింది. కీలకమైన షేక్‌పేట్ ప్రాంతానికి సంబంధించిన తొలి ఈవీఎం కౌంటింగ్‌లో కూడా కాంగ్రెస్ ఆశించిన భారీ మెజార్టీ రాలేదు. దీంతో పోరు చివరి వరకు నువ్వా-నేనా అన్నట్లు కొనసాగుతుందని.. బీఆర్ఎస్ గట్టి పోటీ ఇస్తుందని భావించారు. అయితే.. రెండో రౌండ్ పూర్తి అయిన తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయింది. తొలి రౌండ్‌లో 47 ఓట్ల స్వల్ప ఆధిక్యం కనబరిచిన నవీన్ యాదవ్.. ఆ తర్వాత ఏ రౌండ్‌లోనూ వెనుదిరిగి చూడలేదు. ప్రతి రౌండ్‌లోనూ దూ-సుకెళ్లిపోయారు. ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉన్నా, ఎక్కువ ఓట్లు వస్తాయని అంచనా వేసిన ప్రాంతాల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించారు. దీంతో ప్రతి రౌండ్‌లోనూ కాంగ్రెస్‌కు మూడువేలకు పైగా ఓట్ల మెజార్టీ సాధిస్తూ వెళ్లారు. ఆరో రౌండ్‌లో మ్నెత్తం మెజార్టీ 15 వేలు దాటగా.. ఎనిమిదో రౌండ్‌కు మెజార్టీ 20 వేల మార్క్ క్రాస్ అయింది. దీంతో నవీన్ గెలుపు ఖాయ-ఎమైంది. జూబ్లీహిల్స్ విజయంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయాయి. మంత్రులు, ఎమ్మెల్యేలు స్వీట్లు పంచుకొని హర్షం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయానికి దగ్గరైంది. తొమ్మిదో రౌండ్‌లో 2,117 ఓట్ల మెజార్టీ సాధించింది. మ్నెత్తంగా తొమ్మిది రౌండ్లు పూర్తయ్యే సరికి.. 23, 162 ఓట్ల మెజార్టీ సాధించింది. మరో రౌండ్ మాత్రమే కౌంటింగ్ మిలిగి ఉండగా..

## 72వ సహకార వారోత్సవాల కార్యక్రమం.



క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, కాపుగల్లు. నవంబర్ 14 ( గురునాథం సూర్యాపేట జిల్లా బ్యూరో) :- 72వ సహకార వారోత్సవాల సందర్భంగా సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండలం కాపుగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో సహకార జెండాను సంఘ చైర్మన్ శ్రీ నంబూరి సూర్యం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నల్లూరి రమేష్ , మల్లెల ఆదినారాయణ, మల్లెల రోషయ్య, ఏజెండ్ల సులోచన, జిల్లా వెంకటేశ్వర్లు, పాలంపల్లి అచ్చమ్మ , ముత్తవరపు వీరయ్య , గుండెబోయిన వీరబాబు, బాలేబోయిన వెంకటేశ్వర్లు, సంఘ కార్యదర్శి షేక్ జానిమియ, సిబ్బంది, మరియు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు.



క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, నవంబర్ 14 ( గురునాథం సూర్యాపేట జిల్లా బ్యూరో )

కోదాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారతదేశ తొలి ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలను శుక్రవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. పండిత్ జవహర్ లాల్ నెహ్రూ సేవలను కొనియాడారు. నెహ్రూకు చిన్న పిల్లలు అంటే అమితమైన ప్రేమని అన్నారు. అందుకే పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలను బాలల దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలికేట్ చింతకుంట్ల లక్ష్మారెడ్డి , టౌన్ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు బాల్ రెడ్డి , అల్తాఫ్ హుస్సేన్, మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్, సుందరి వెంకటేశ్వర్లు , కట్టబోయిన శ్రీనివాస్ , గంధం యాదగిరి, ముస్తఫా, వీరారెడ్డి , బ్రహ్మం, మేకపోతుల సత్యనారాయణ, లైటింగ్ ప్రసాద్, సంజయ్, జానీ, దాదావలి, దావెల్, వాచపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, ఎం. రమేష్, రాంబాబు, కొండల్ రెడ్డి, శోబన్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్నారై రవి జన్మదిన వేడుకలు.



జన్మదినోత్సవమున మానసిక వికలాంగులకు అన్న ప్రసాద వితరణ... ఎన్నారై రవి ఫౌండేషన్ వ్యవస్థాపకులు...

క్రైమ్ కౌంటర్ న్యూస్, అనంతగిరి, పాలవరం. ( గురునాథం సూర్యాపేట జిల్లా బ్యూరో ) :- అనంతగిరి మండలం పాలవరం గ్రామానికి చెందిన బెల్లంకొండ రవి జన్మదిన వేడుకలను ఆయన అభిమాన యువత శు క్రవారం ఘనంగా నిర్వహించారు. కోదాడలోని శనగల అనాధాశ్రమంలో దివ్యాంగులకు, అనాథల మధ్య ఎన్నారై రవి తో కేక్ కట్ చేయించారు. అనంతరం చిన్నారులకు భోజనం ఏర్పాటు చేసి రవి స్వయంగా వడ్డించారు. చిన్నారులతో సరదాగా గడిపారు. అమెరికాలో ఉంటున్నప్పటికీ పుట్టిన ప్రాంతంపై అభిమానంతో ఎన్ ఆర్ ఐ రవి ఫౌండేషన్ స్థాపించి అనేక సేవా కార్యక్రమాలను సైతం నిర్వహించడం అభినందనీయమని పలువురు ఆయనను అభినందించారు. నియోజకవర్గ వ్యాప్తంగా అనేక గ్రామాలలో నూతన దేవాలయ నిర్మాణాలకు లక్షల రూపాయల ను విరాళం ఇచ్చారని తెలిపారు. వివిధ పార్టీ నేతలు రవికి సోషల్ మీడియా వేదికగా సైతం అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాల వీరయ్య, మట్టపల్లి నరేష్, వేణు, సైదులు, మనీ, కిట్టు, మట్టపల్లి శ్రీను ,మండవ శ్రీను, అభిమాన యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం



పీయం శ్రీ ఎంపీపీ ఎస్ బోత్తలపాలెం పాఠశాల లో ఘనంగా బాలల దినోత్సవం

క్రైమ్ కౌంటర్ న్యూస్ పాలకవీడు నవంబర్ 14 :- సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం, బొత్తలపాలెం గ్రామం పీయం శ్రీ ఎంపీపీఎస్ పాఠశాలలో నవంబర్ 14 శుక్రవారం బాలల దినోత్సవం సందర్బంగా ఉపాధ్యాయులు, పేరెంట్స్, విద్యార్థులు అందరు కలిసి నెహ్రు చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ నెహ్రు గొప్పతనం గురించి వివరించారు. నెహ్రూ గారికి చిన్న పిల్లలంటే చాలా ఇష్టమని, చిన్నవారిని చాలా ప్రేమగా చూసుకునేవారని, చిన్న పిల్లలకి కూడా నెహ్రు గారంటే చాలా ఇష్టమని అందుకే నెహ్రు జన్మదినం రోజున బాలల దినోత్సవం జరుపుకుంటామని, ఈ రోజు పిల్లలకి ఇష్టమైన కార్యక్రమాలు, ఆటలు, పాటలు, క్విజ్, డ్రాయింగ్, డాన్స్, వంటి కార్యక్రమాలు నిర్వహించుకుటామని తెలియజేసారు. అనంతరం పేరెంట్, టీచర్ మీటింగ్ నిర్వహించి బాలల దినోత్సవ ప్రాముఖ్యత గురించి ప్రధానోపాధ్యాయులు ప్రగడ శేఖర్, ఉపాధ్యాయులు భానోతు పూలా, వివరించారు. ఎన్సురింగ్ ఎ హ్యాపీ చైల్డ్ హుడ్ ఫర్ అవర్ చిల్డ్రన్ గురించి వివరించారు. విద్యార్థుల సామర్థ్యలను తల్లితండ్రులు తో కలిపి పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు, పేరెంట్స్ అందరు కలిసి పాఠశాల అభివృద్ధి కోసం చేయవలసిన కార్యామల గురించి చర్చించారు ఎంపిడిఓ లక్ష్మి మేడం పాఠశాల తనిఖీ లో భాగంగా పాఠశాలకు వచ్చి బాలల దినోత్సవ సందర్బంగా నెహ్రు చిత్రపటానికి పూలమాల వేసి విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మధ్యాహ్న భోజన బియ్యం ను, కిచెన్ రూమ్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రి ప్రైమరీ తరగతి గది ని పరిశీలించి చాలా చక్కగా పెయింటింగ్ వేయించారని చాలా బాగున్నాయని ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమాలలో ఎం పి డి ఓ శ్రీ లక్ష్మి, సూపరెండెంట్ ఇమామ్ , ప్రధానోపాధ్యాయులు ప్రగడ శేఖర్, పంచాయతీ సెక్రటరీ బాబు , ఉపాధ్యాయులు పెండెం మాధవి, బానోత్ పూలా,అర్లపూడి ఝాన్సీ ,పేరెంట్స్ చాంద్ , ప్రియాంక ,అభి. నాగమణి. శ్రీదేవి, వెంకటేశ్వర్లు,మధు, అనూష లింగమ్మ, మార్థమ్మ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన సంబరాలు.



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలుపుతో కోదాడ పట్టణంలో అంబరాన్నంటిన సంబరాలు.

క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, నవంబర్ 14 ( గురునాథం సూర్యాపేట జిల్లా బ్యూరో ) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి 22 నెలల పాలనకి అద్దం పడుతూ శుక్రవారం వెలువడిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ భారీ మెజార్టీతో గెలుపొందడంతో కోదాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్వీట్లు పంచుతూ భారీ ఎత్తున బాణాసంచా కాల్చి భారీ ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వివిధ శాఖల మంత్రులు, మరియు తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి అభ్యర్థి గెలుపు విషయంలో కీలక పాత్ర వహించారు. గడపగడప కు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని కార్యక్రమాలను జనాల్లోకి తీసుకొని వెళ్లారు. దాని ఫలితమే శుక్రవారం ప్రకటించిన ఫలితాలలో జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మరియు పట్టణ నడిబొడ్డున జరిగిన కార్యక్రమంలో కోదాడ పట్టణం మరియు మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వికాస్ టెక్నో పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు



వికాస్ టెక్నో పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ఆటపాటలు...

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి: - కల్వకుర్తి, బాలలు భావి భారత వని స్వప్నాలని మార్గదర్శకులని వికాస్ టెక్నో స్కూల్ కరస్పాండెంట్ రాఘవాచారి ప్రిన్సిపాల్ వంశిత అన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నివాళులు అర్పించారు. నేటి బాలలే రేపటి పౌరులంటూ విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. సమాజంలోని చెడులకు పిల్లలు దూరంగా ఉండాలని తెలిపారు. నేటి సమాజంలో విద్యార్థులను చెడు మార్గం వైపు ఋషి కలుపుతున్న మొబైల్ ఫోన్స్ కు దూరంగా విద్యార్థులు ఉండాలని తెలిపారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఫలితాలపై మాగంటి సునీత రియాక్షన్..



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి బరిలో నిలిచిన అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపొందారు. ఈక్రమంలో ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత స్పందిస్తూ.. ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ ఎలక్షన్ నిర్వహణలో ఎన్నికల సంఘం పూర్తిగా విఫలం అయ్యింది అన్నారు. కాంగ్రెస్ పార్టీ రిగ్గింగ్‌కు పాల్పడిందని ఆరోపించారు. రౌడీయిజంతోనే కాంగ్రెస్ గెలిచిందని, నైతిక విజయం తనదేనని ఆమె పేర్కొన్నారు. ఆ వివరాలు.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. అధికార పార్టీ తరఫున బరిలో నిలిచిన నవీన్ యాదవ్ సుమారు 25 వేల ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. దీంతో కాంగ్రెస్ కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు. ఇదిలా ఉంటే జూబ్లీహిల్స్ ఫలితాలపై బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచినా.. నైతిక విజయం మాత్రం తనదే అన్నారు. మాగంటి సునీత మాట్లాడుతూ.. 'జూబ్లీహిల్స్ ఉపఎ□న్నిక నిర్వహణలో ఎన్నికల సంఘం దారుణంగా ఫ్లాప్ అయ్యింది. రౌడీల కనుసన్నల్లోనే ఈ ఎన్నికలు జరిగాయి. కాంగ్రెస్ పార్టీ నీచబుద్ధి బయట పడింది. ఒక ఆడబిడ్డను ఎంత హింస పెట్టాలో.. అంతకన్నా ఎక్కువగానే హింసించారు. రౌడీయిజంతో గెలిచిన గెలుపు ఒక గెలుపునే. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవచ్చు.. కానీ నైతిక విజయం మాత్రం నాదే' అన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మద్ధతిచ్చిన వారందరికీ మాగంటి సునీత కృతజ్ఞతలు తెలిపారు.ఈ జూబ్లీహిల్స్ ఉఎన్నికల్లో.. కాంగ్రెస్ పార్టీ రిగ్గింగ్‌కు పాల్పండిందని.. రౌడీయిజంతోనే పార్టీ గెలిచిందని మాగంటి సునీత ఆరోపించారు. ఆఖరికి పోలీంగ్ కేంద్రాల్లో కూడా తమపై ర్యాగింగ్ జరిగిందన్నారు. పైగా రాష్ట్రంలోని పార్టీలన్ని కలిసి కాంగ్రెస్‌కు మద్దతిచ్చాయని.. అందుకే కాంగ్రెస్ అభ్యర్థికి ఇంత భారీ మెజారిటీ వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీది అడ్డదారిలో గెలిచిన గెలుపంటూ ఆమె విమర్శించారు. ఎన్నికల ప్రచారం వేళ తాను నవ్వినా.. ఏడ్చినా.. తప్పే అన్నట్లుగా ప్రచారం చేశారని.. సునీత ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచినా.. నైతిక విజయం మాత్రం తనదే అన్నారు మాగంటి సునీత. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో నవీన్ యాదవ్.. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై భారీ మెజారిటీతో గెలుపొందారు. ఇక బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి డిపాజిట్ కోల్పోయారు. దాదాపుగా అన్ని రౌండ్లలో కాంగ్రెస్ పార్టీ ఆధిక్యం కొనసాగించింది. జూబ్లీహిల్స్ ఫలితాల అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. సాయంత్రం మంత్రులతో సమావేశం కానున్నారు. అనంతరం ఆయన ప్రెస్ మీట్ నిర్వహిస్తారు. జూబ్లీహిల్స్ ఫలితాలపై స్పందిస్తారు. ఇప్పటికే కాంగ్రెస్ శ్రేణులు గాంధీ భవన్ వద్ద సంబరాలు చేసుకుంటున్నాయి.

## మద్యం ప్రియులకు చేదువార్త..

- జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం నేడు
- కౌంటింగ్ నేపథ్యంలో మద్యం దుకాణాలు మూసివేత
- నియోజకవర్గవ్యాప్తంగా 144 సెక్షన్ అమలు



జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నిక ఓట్ల లెక్కింపు నేడు జరగనుంది. ఈ నేపథ్యంలో నియోజకవర్గ పరిధిలోని మద్యం దుకాణాలు, బార్‌లు, కల్లు కాంపౌండ్‌లు ఉదయం నుంచి సాయంత్రం వరకు మూసివేయనున్నారు. సాయంత్రం తర్వాత యథావిధిగా షాపులు ఓపెన్ ఉంటాయని పోలీసులు తెలిపారు. ఇక కౌంటింగ్ నేపథ్యంలో నియోజకవర్గవ్యాప్తంగా 144 సెక్షన్ విధించారు. మద్యం ప్రియులకు నిజంగా ఇది చేదువార్తే. నేడు వైన్ షాపులు బంద్ కానున్నాయి. అయితే ఈ బంద్ రాష్ట్రవ్యాప్తంగా కాదు. కేవలం జూబ్లీహిల్స్ నియోజవకర్గ పరిధిలో మాత్రమే. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికకు ఈనెల 11న పోలింగ్ జరగ్గా.. నేడు ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. అందుకు అధికారులు పూర్తి ఏర్పాట్లు చేశారు. మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో అనివార్యమైన ఈ ఉపఎన్నిక ఫలితం ఈరోజు మధ్యాహ్నం వెలువడనుంది. ఈ సందర్భంగా, కౌంటింగ్ ప్రక్రియ సజావుగా, ప్రశాంతంగా జరిగేందుకు అధికారులు పటిష్ట చర్యలు తీసుకున్నారు. ఇందులో భాగంగా.. జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలో ఉన్న మద్యం దుకాణాలు, బార్‌లు, కల్లు కాంపౌండ్‌లు నేడు ఉదయం నుంచి సాయంత్రం వరకు మూసివేయనున్నారు. ఈ బంద్ జూబ్లీహిల్స్ పరిధిలో మాత్రమే ఉంటుందని చెప్పారు. ఇక ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఈరోజు ఉదయం 8 గంటలకు యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియం డీఆర్‌సీ సెంటర్‌లో ప్రారంభం కానుంది. మొదట పోస్టల్ బ్యాలెట్లను లెక్కించిన తర్వాత ఈవీఎంల లెక్కింపు మొదలవుతుంది. కౌంటింగ్ కేంద్రం చుట్టూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా.. శాంతిభద్రతలను కాపాడేందుకు ఆ ప్రాంతంలో సెక్షన్ 144 ను అమలులోకి తీసుకువచ్చారు. ఈ ఉపఎన్నికలో ప్రధాన పార్టీల నుంచి ముగ్గురు కీలక అభ్యర్థులు పోటీ చేశారు బీఆర్ఎస్ నుంచి మాగంటి సునీత, కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్, బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి పోటీ చేశారు. పోలింగ్ ముగిసిన అనంతరం విడుదలైన పలు ఎగ్జిట్ పోల్స్ అంచనాలు అధికార కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మొగ్గు చూపాయి. దీంతో ఆ పార్టీ శ్రేణుల్లో ధీమా నెలకొంది. అయితే, సైలెంట్ ఓటింగ్ ఏ పార్టీకి మళ్లింది అనే విషయంపై నేడు లెక్కింపుతో స్పష్టత రానుంది. మొత్తం 407 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఓట్లను లెక్కించడానికి 42 టేబుళ్లను ఏర్పాటు చేశారు. ఓట్ల లెక్కింపు 10 రౌండ్లలో పూర్తి కానుందని.. ఈరోజు మధ్యాహ్నం 12 గంటల లోపు జూబ్లీహిల్స్ ప్రజల కొత్త ఎమ్మెల్యే ఎవరనేదానిపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా, ఈ ఫలితం తెలంగాణ రాజకీయాలపై తీవ్ర ప్రభావాన్ని చూపనుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## హైదరాబాద్ శివారులో భారీ బస్ టెర్మినల్..



హైదరాబాద్ శివారులో కొత్త బస్ టెర్మినల్ రానుంది. ఈ మేరకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేసారు. ఆర్టీసీ అధికారులతో సమీక్షించి, ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచాలని, ఆరాంఘర్‌లో అధునాతన టెర్మినల్ నిర్మాణం వేగవంతం చేయాలని ఆదేశించారు. ఉద్యోగాల భర్తీ, మహిళా సంఘాల బస్సుల ఒప్పందం, నష్టాల్లో ఉన్న డిపోల పునరుద్ధరణపై కూడా చర్చించారు. టీజీఎస్‌ఆర్టీసీ బస్సు ప్రయాణికులకు గుడ్‌న్యూస్. హైదరాబాద్ నగర శివారులో మరో భారీ టెర్మినల్ అందుబాటులోకి రానుంది. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్ర రవాణా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటన్నామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గురువారం ఆర్టీసీ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన ఆయన.. ఫ్యూచర్ సిటీలో భారీ బస్ టెర్మినల్ ఏర్పాటుపై అధ్యయనం చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. అలాగే.. హైదరాబాద్ నగరంలో పెరుగుతున్న ప్రయాణికుల రద్దీ, విస్తరిస్తున్న కాలనీల అవసరాలకు అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచాలని సూచించారు. జేబీఎస్ తరహాలో ఆరాంఘర్‌లో అధునాతన బస్సు టెర్మినల్ నిర్మాణానికి అవసరమైన పోలీస్ శాఖ భూమి బదలాయింపు ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. అలాగే, రవాణా శాఖ సీజ్ చేసిన వాహనాలను త్వరగా వేలం వేయాలని ఆదేశించారు. ఆర్టీసీ ప్రస్తుతం మహిళా సంఘాల ద్వారా 150 బస్సులను నడుపుతోంది. ఒప్పందం ప్రకారం మిగిలిన 450 బస్సులను త్వరలో తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. ఆర్టీసీలో ఉద్యోగాల భర్తీకి సంబంధించి డిసెంబరు చివరిలోపు 84 ట్రాఫిక్ సూపర్‌వైజర్ ట్రైనీ, 114 సూపర్‌వైజర్ ట్రైనీ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల కానున్నట్లు మంత్రి వెల్లడించారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఆర్టీసీ కండక్టర్లు, డ్రైవర్లు, ఇతర ఉద్యోగులతో త్వరలో జూమ్ సమావేశం నిర్వహించి, వారి సమస్యలను తెలుసుకుంటానని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రస్తుతం నష్టాల్లో ఉన్న తాండూరు, వికారాబాద్ సహా పలు డిపోలను లాభాల బాట పట్టించడానికి ఆర్టీసీ ఎండీ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. మహాలక్ష్మి పథకం అమలుపై మంత్రి మాట్లాడుతూ.. ఈ పథకం కింద మహిళలు ఇప్పటివరకు 237 కోట్ల ప్రయాణాలు చేశారని.. అందుకు గాను ప్రభుత్వం ఆర్టీసీకి రూ. 7,980 కోట్లు చెల్లించిందని తెలిపారు. మేడారం జాతరకు 3,800 బస్సులు నడపడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## బిహార్‌లో ఎన్డీఏ అఖండ విజయానికి 10 కారణాలు..



ఎగ్జిట్ పోల్స్ కూడా ఊహించని విధంగా.. ఆద్యంతం ఏకపక్షంగా సాగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి మరోసారి అధికారాన్ని కైవసం చేసుకుంది. నితీష్ కుమార్, బీజేపీ నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి.. కాంగ్రెస్-ఆర్జేడీ నేతృత్వంలోని మహాఘట్‌బంధ-న్‌ను వెనక్కినెట్టి విజయం సాధించింది. ప్రభుత్వ వ్యతిరేకతపై అంచనాలు ఉన్నా.. ఎన్డీఏ విజయానికి ప్రధానంగా 10 కారణాలు కలిసివచ్చాయి. ఇందులో మహిళా ఓటర్లు కింగ్‌మేకర్స్‌గా మారడం.. కులం ఆధారిత సోషల్ ఇంజనీరింగ్, మోదీ డబుల్ ఇంజిన్ సర్కార్ హామీ, నితీశ్ కుమార్ 'సుశాసన్ బాబూ' ఇమేజ్, 'జంగిల్ రాజ్' భయం ప్రధాన కారణాలుగా మారాయి. దేశవ్యాప్తంగా తీవ్ర ఉత్కంఠగా, ఆసక్తికరంగా మారిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం దక్కించుకుంది. ఎంతో ఉత్కంఠ, అనిశ్చితి నడుమ సాగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికలు కాస్తా.. మహాఘట్‌బంధన్ ఆశలను గల్లంతు చేశాయి. ఇక నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ కూటమి విజయం సాధించి.. మ-రోసారి బిహార్‌లో అధికారాన్ని దక్కించుకుని.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. ఇందుకోసం 2014 సార్వత్రిక ఎన్నికల విజయం తర్వాత నుంచే బీజేపీ ఫోకస్ పెట్టింది. బిహార్‌కు అనేక వరాల జల్లులు కురిపించాయి. అయితే అడుగడుగునా ఎదురుగాలులు.. ప్రభుత్వ వ్యతిరేకత తీవ్రంగా ఉంటుందన్న రాజకీయ విశ్లేషకుల అంచనాలను ఎన్డీఏ కూటమి తిప్పికొట్టింది. బిహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి 10 కారణాలు చూద్దాం. బిహార్ ఎన్నికల్లో మహిళా ఓటర్లు రికార్డు స్థాయిలో పోలింగ్‌లో పాల్గొని.. ఎన్డీఏ కూటమికే అధికారాన్ని తిరిగి కట్టబెట్టారు. నితీష్ కుమార్ ప్రభుత్వం అమలు చేసిన ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన, పంచాయతీలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, ఉచిత సైకిళ్ల పథకం వంటి సంక్షేమ కార్యక్రమాలు మహిళా ఓటర్లలో ఆయన పట్ల బలమైన విశ్వాసాన్ని పెంచాయి. ఈసారి మెజారిటీ మహిళా మద్దతు ఎన్డీఏ కూటమికే లభించింది. బిహార్‌లో కుల రాజకీయాలు కీలక పాత్ర పోషిస్తాయి. మహాఘట్‌బంధన్ ముస్లిం-యాదవ్ సమీకరణాలపై ఆధారపడితే.. ఎన్డీఏ కూటమి సోషల్ ఇంజనీరింగ్‌ను పక్కాగా అమలు చేసింది. ఓబీసీల్లో 63 శాతం, అత్యంత వెనుకబడిన వర్గాలైన ఈబీసీల్లో 58 శాతం, ఎస్సీల్లో 49 శాతం, అగ్ర కులాల్లో 65 శాతం ఓట్లను తనవైపు తిప్పుకోవడంలో ఎన్డీఏ కూటమి సక్సెస్ అయింది. ఈ కులాలు గంపగుత్తగా మద్దతు తెలపడంతో ఈ విజయం సుసాధ్యం చేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చరిష్మా, ఆయన ఎన్నికల ప్రచారం ఈసారి బలంగా పనిచేసింది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత బిహార్ గడ్డపై నుంచి ప్రధాని మోదీ ఇచ్చిన ఉగ్రవాద వ్యతిరేక సందేశం ఓటర్లలో దేశభక్తి సెంటిమెంట్‌ను రగిలించింది. అంతేకాకుండా డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటేనే అభివృద్ధి సాధ్యమని.. కేంద్రం నుంచి వచ్చిన రూ.1.62 లక్షల కోట్ల నిధులు, పీఎం కిసాన్ వంటి పథకాల ద్వారా జరిగిన అభివృద్ధి హామీలు ఎన్డీయేఏ కూటమికి ఓట్ల వర్షాన్ని కురిపించాయి. సుమారు 20 ఏళ్లుగా అధికారంలో ఉన్నప్పటికీ.. నితీష్ కుమార్ 'సుశ-ాసన్ బాబూ' (మంచి పాలన అందించిన నాయకుడు) అనే ఇమేజ్‌ను నిలబెట్టుకోగలిగారు. రోడ్లు, విద్యుత్, నీరు వంటి ప్రాథమిక మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంలో నితీష్ కుమార్ చూపించిన పట్టుదల.. బిహార్ ప్రజల దృష్టిలో ప్రభుత్వ వ్యతిరేకతను తగ్గించింది. ఆయన ఏ కూటమిలో ఉన్నప్పటికీ.. అభివృద్ధిని పక్కన పెట్టరు అనే విశ్వాసం జనాల్లో బలంగా నాటుకుపోయింది. 1995-2005 మధ్య ఆర్జేడీ పాలనలో నెలకొన్న 'జంగిల్ రాజ్' (అరాచక పాలన) భయం ఇప్పటికీ బిహార్ ప్రజల్లో పోలేదు. అదే ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి బాగా కలిసొచ్చింది. మహాకూటమి అధికారంలోకి వస్తే మళ్లీ బిహార్‌లో దోపిడీలు, నేరాలు పెరుగుతాయని ఎన్డీఏ విస్తృతంగా ఎన్నికల్లో ప్రచారం చేసింది. సుస్థిర పాలన కావాలా.. లేక అరాచకం కావాలా అని ప్రధాని మోదీ చేసిన ప్రచారం అరాచక పాలన జ్ఞాపకాలను గుర్తుచేసి.. ఓటర్లను తమ వైపు తిప్పుకుంది. ఎన్డీఏలో ప్రధాన పార్టీలైన బీజేపీ, జేడీయూల మధ్య ఉన్న సమన్వయం.. మహాఘట్‌బంధన్‌లోని ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీల మధ్య లేకపోవడం. పట్టణ ఓటర్లు, యు-వతపై బీజేపీ దృష్టి పెడితే.. గ్రామీణ బిహార్, మహిళలు, కుర్మీ-అహిర్ సమాజంపై జేడీయూ ఫోకస్ పెట్టింది. చిన్న పార్టీలను కూడా చేజారకుండా చూసుకుని.. ఐక్యతతో ముందుకు సాగడం వారికి కలిసివచ్చింది. ఎన్నికల ప్రచారం ఎంత ముఖ్యమో.. బూత్ స్థాయిలో గ్రౌండ్ వర్క్ కూడా అంతే ముఖ్యం. ఆర్ఎస్ఎస్, బీజేపీ క్యాడర్‌తో పాటు.. జేడీయూ పంచాయతీ నాయకులు, మహిళా సంఘాలు సమన్వయంతో పనిచేసి.. భారీ విజయాన్ని కట్టబెట్టాయి. ప్రతి బూత్‌లో ఓటర్లను గుర్తించి.. పోలింగ్ రోజున వారిని ఓటు వేసేలా చేయడంలో ఎన్డీఏ బలమైన బూత్ మేనేజ్‌మెంట్‌ను ప్రదర్శించింది. ఎన్డీఏ కూటమి ఇచ్చిన ఎన్నికల హామీల సునామీ బిహార్‌లోని అన్ని వర్గాలను ఆకట్టుకుంది. కోటి ఉద్యోగాలు, మెగా స్కిల్ సెంటర్లు, మహిళలకు ఆర్థిక సాయం, 7 ఎక్స్‌ప్రెస్ వేలు, ఎంఎస్‌పీ గ్యారెంటీ వంటి ఆకర్షణీయమైన హామీలు, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై వారి విజన్ ఓటర్లను ప్రభావితం చేసింది. కాంగ్రెస్, ఆర్జేడీ నేతృత్వంలోని మహాఘట్‌బంధన్‌లో సమన్వయ లోపం.. అంతర్గత కల్లోలం కనిపించింది. సీట్ల పంపకాల్లో విబేధాలు, కూటమిలో భాగస్వాములుగా ఉంటూనే 12 స్థానాల్లో స్నేహపూర్వక పోటీకి దిగడం వంటి సంఘటనలు వారిలో ఐకమత్యాన్ని దెబ్బతీశాయి. ఇది ఓటర్లలో గందరగోళం సృష్టించి.. పరోక్షంగా ఎన్డీఏకు లాభం చేకూర్చింది. ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ (పీకే) తన జన్ సురాజ్ పార్టీతో ఎన్నికల బరిలోకి దిగినా.. ఆయన ప్రభావం నామమా-త్రంగా మారిపోయింది. ఓటర్లు రెండు ప్రధాన కూటములను కాదని ఆదరించే స్థాయికి ప్రశాంత్ కిషోర్ పార్టీ చేరుకోలేకపోయింది. పీకే పార్టీ భారీ స్థాయిలో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను చీల్చకపోవడం ఎన్డీఏ విజయానికి పరోక్షంగా దోహదపడిందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## బిహార్ ఎన్నికల్లో మైథిలీ ఠాకూర్ విజయం..



బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో అత్యంత ఆసక్తికరమైన అంశంగా.. యువ గాయని మైథిలీ ఠాకూర్ విజయం నిలిచింది. కేవలం 25 ఏళ్ల వయసులోనే తొలిసారి ఎన్నికల బరిలోకి దిగిన ఆమె.. బీజేపీ అభ్యర్థిగా ఘన విజయం సాధించారు. కీలకమైన ముస్లిం నియోజకవర్గమైన అలీనగర్ నుంచి గెలుపొంది.. బిహార్ అసెంబ్లీలో అతి పిన్న వయ-స్కురాలైన ఎమ్మెల్యేగా మైథిలీ ఠాకూర్ రికార్డు సృష్టించారు. సంగీత ప్రపంచం నుంచి రాజకీయాల్లోకి వచ్చిన 25 ఏళ్ల యువ గాయని మైథిలీ ఠాకూర్ .. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో చారిత్రక విజయం సాధించారు. దర్భంగాలోని కీలకమైన అలీనగర్ నియోజకవర్గంలో.. ఆర్జేడీ అభ్యర్థిపై 8,544 ఓట్లకు పైగా ఆధిక్యంతో గెలిచి.. బిహార్ అసెంబ్లీలో అతి తక్కువ వయసు ఉన్న ఎమ్మెల్యేగా రికార్డు సృష్టించారు. ఇప్పటివరకు బీజేపీ అడుగుపెట్టని అలీనగర్ నియోజకవర్గంలో గెలిచి.. సరికొత్త చరిత్రను లిఖించారు. సాంస్కృతిక పునరుజ్జీవం, మహిళా విద్య, ఉపాధి కల్పనే ప్రధాన ఎజెండాగా ఈ ఎన్నికల్లో ఆమె ప్రచారం సాగించారు. చైల్డ్ ఆర్టిస్ట్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన మైథిలీ ఠాకూర్.. ఆపై రైజింగ్ స్టార్ వంటి రియాలిటీ షోల ద్వారా నేషనల్ లెవెల్‌లో గుర్తింపు తెచ్చుకున్న మైథిలీ ఠాకూర్.. తన సాంస్కృతిక వారసత్వాన్ని రాజకీయాలకు వారధిగా మలచుకున్నారు. మైథిలీ ఠాకూర్, ఆమె సోదరులు రిషవ్, అయచి కలిసి చేసిన జానపద గీతాలు, రామచరితమానస్ గానం టీవీలు, సోషల్ మీడియాల్లో కోట్లాది మంది అభిమానులను సంపాదించి పెట్టాయి. ఈ సాంస్కృతిక మూలాలే ఆమెకు రాజకీయాల్లో బలమైన పునాదిగా మారాయి. 2000వ సంవత్సరం జూలై 25వ తేదీన జన్మించిన మైథిలీ ఠాకూర్.. 25 ఏళ్ల వయసులోనే బిహార్ అసెంబ్లీలో అడుగు పెట్టనున్నారు. గతంలో ఈ ఘనత సాధించిన తేజస్వీ యాదవ్ (26 ఏళ్లు), తౌసీఫ్ ఆలం (26 ఏళ్లు) రికార్డులను మైథిలీ ఠాకూర్ అధిగమించనున్నారు. సాధారణంగా ముస్లిం ఓటర్లు గణనీయంగా ఉన్న అలీనగర్ నియోజకవర్గం సంప్రదాయంగా ఆర్జేడీకి కంచుకోటగా ఉండగా.. ఇలాంటి స్థానంలో బీజేపీ తొలిసారిగా గెలుపొందడం అనేది ఆ పార్టీ వ్యూహాత్మక విజయంగా మారింది. మిథిలాంచల్ ప్రాంతంలో సరికొత్త అధ్యాయంగా రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. మైథిలీ ఠాకూర్ తన ప్రచారంలో కుటుంబ సభ్యులు కీలక పాత్ర పోషించారు. ఆమె సోదరులు ప్రదర్శనలు ఇవ్వగా.. మేనమామలు నంద్ కిషోర్ ఝా, సుమిత్ ఝా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఇది ఆమె సాంస్కృతిక వారసత్వాన్ని, కుటుంబ విలువలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సఫలం అయ్యారు. మైథిలీ ఠాకూర్ తన రాజకీయ ప్రణాళికను సాంస్కృతిక పునరుజ్జీవం, సామాజిక సంస్కరణల మిశ్రమంగా ప్రకటించారు. పాఠశాలల్లో మిథిలా ఠాకూర్ పెయింటింగ్‌ను అదనపు పాఠ్యేతర అంశంగా ప్రవేశపెట్టడం.. అలాగే అలీనగర్ పేరును 'సీతానగర్'గా మార్చాలనే ప్రతిపాదన ఆమె ఎన్నికల హామీల్లో ముఖ్యంగా వినిపించింది.

## దేశంలో కింగ్ మేకర్లుగా మా-రుతున్న మహిళలు..



దేశంలో గత కొన్నేళ్లుగా జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా ఓటర్లు కీలకంగా మా-రుతున్నారు. మహిళల ఓటింగ్ శాతం పెరుగుతుండగా.. అధికారంలో ఎవరు ఉండాలి అనే డిసైడ్ చేసే కింగ్ మేకర్లుగా మారుతున్నారు. అందుకే అన్ని పార్టీలు తమ ఎన్నికల మేనిఫేస్టోలో.. మహిళా ఓటర్లను ఆకట్టుకునేలా కొత్త కొత్త హామీలను గుప్పిస్తున్నారు. గతంలో జరిగిన మధ్యప్రదేశ్, మహారాష్ట్ర ఎన్నికలతోపాటు.. తాజాగా జరిగిన బిహార్ ఎన్నికల్లోనూ మహిళా ఓటర్లే గేమ్ ఛేంజర్లుగా మారినట్లు గణాంకాలు చూస్తే అర్థం అవుతోంది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి రికార్డు స్థాయి విజయాన్ని దక్కించుకుంది. ఇప్పటివరకు అధికారంలో ఉన్న కూటమి.. తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నేతృత్వంలో ఎన్నికలకు వెళ్లినా.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులు, బీజేపీ పెద్దల భారీ ప్రచారంతో.. బిహార్ ఓటర్లను తమవైపు తిప్పుకున్నారు. గత 20 ఏళ్లుగా బిహార్ సీఎంగా కొనసాగుతున్న నితీష్ కుమార్.. ప్రజావ్యతిరేకతను దాటుకుని మరీ విజయాన్ని సాధించడంలో సక్సెస్ అయ్యారు. ఈ 20 ఏళ్లలో ఆయన ఎన్ని కూటములు మారినా.. ప్రభుత్వాలను మధ్యలో కూల్చేసి.. తిరిగి సీఎంగా ఎన్నికైనా.. ఆయనకు ఉన్న ఛరిష్మా అలాగే కొనసాగుతూ వస్తోంది. ఈ నేపథ్యంలోనే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా ఓటర్లు.. ఎన్డీఏ విజయంలో కీలక పాత్ర వహించారు. అయితే మహిళల ఓట్లను ఆకర్షించడంలో నితీష్ కుమార్ సర్కార్ విజయం సాధించింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ.. నితీష్ కుమార్ ప్రభుత్వం ఒక కీలక పథకాన్ని ప్రకటించింది. ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన పేరుతో అర్హత ఉన్న మహిళలకు రూ.10 వేల చొప్పున అందించడం.. ఆయన గెలుపులో కీలకంగా మారిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. గతేడాది జరిగిన మధ్యప్రదేశ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఎన్డీఏ కూటమి అనుసరించిన ఈ ప్లాన్.. ఇప్పుడు బిహార్‌లోనూ గేమ్ ఛేంజర్‌గా నిలిచిందని పేర్కొంటున్నారు. దీనికితోడు నితీష్ కుమార్‌కు మహిళల్లో భారీగా ఫాలోయింగ్ ఉండటం కూడా కలిసొచ్చింది. ఇక ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన కింద బిహార్‌లో సుమారు 75 లక్షల మంది మహిళల అకౌంట్లలో రూ.10 వేల చొప్పున నితీష్ కుమార్ సర్కార్ జమ చేసింది. మహిళలు స్వ-యం ఉపాధి సాధించేందుకు తాత్కాలిక సాయంగా ఈ రూ.10 వేలను అందిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా.. ఈ డబ్బుతో మహిళలు స్వయం ఉపాధి సాధిస్తే.. రూ.2 లక్షల వరకు లోన్లు ఇస్తామని నితీష్ కుమార్ ప్రభుత్వం హామీ ఇచ్చింది. అయితే ఈ ఎన్నికల్లో మహిళల ఓటింగ్ శాతం పెరిగేందుకు ఇదీ ఒక కారణమని చెబుతున్నారు. బిహార్‌లో మొత్తం 66.91 ఓటింగ్ శాతం నమోదు కాగా అందులో మహిళలే అధికంగా ఉండటం విశేషం. ఈ ఎన్నికల్లో 71.6 శాతం మహిళలు ఓటు వేశారు. అయితే బిహార్ మహిళలను తమ వైపు తిప్పుకునేందుకు తాము గెలిస్తే ఒక్కొక్కరికీ రూ.30 వేలు ఇస్తామని తేజస్వీ యాదవ్ కూడా ప్రకటించినప్పటికీ.. బిహార్ మహిళలు దాన్ని పట్టించుకోలేదు. అయితే ఈ మహిళలకు ఆర్థిక సాయం ఫార్ములా గతంలో మధ్యప్రదేశ్‌లో ఫుల్ సక్సెస్ అయింది. మధ్యప్రదేశ్ ఎన్నికల్లో అప్పటి శివరాజ్‌సింగ్ ప్రభుత్వంపై ఎన్నికలకు ముందు తీవ్ర వ్యతిరేకత ఉన్నప్పటికీ.. లాడ్లీ బహన్ యోజన పేరుతో.. పేద మహిళల ఖాతాల్లో నెలకు రూ.1250 చొప్పున జమ చేశారు. ఇదే ఆ ఎన్నికల్లో బీజేపీ గెలుపులో కీలక పాత్ర వహించిందని తెలిపారు. ఆ తర్వాత జరిగిన సార్వత్రిక ఎన్నికల్లోనూ మధ్యప్రదేశ్‌లోని 29 స్థానాల్లోనూ బీజేపీ క్లీన్‌స్వీప్ చేయడానికి ఉపయోగపడింది.

## ఓటీటీలోకి రూ.300 కోట్ల సినిమా..




భారతదేశపు మొట్టమొదటి మహిళా సూపర్ హీరో మూవీ 'లోకా చాప్టర్ 1: చంద్ర' బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించింది. రూ.300 కోట్లకు పైగా వసూళ్లు సాధించిన ఈ చిత్రం ఇప్పుడు ఓటీటీలోకి రాబోతోంది. థియేటర్లలో 50 రోజులు పూర్తి చేసుకున్న ఈ సినిమా, జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది. కళ్యాణి ప్రియదర్శన్, నస్లెన్ కె. గఫూర్ ప్రధాన పాత్రలు పోషించిన సినిమా 'లోకా చాప్టర్ 1: చంద్ర'. డొమినిక్ అరుణ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని 'కొత్త లోక 1: చంద్ర' పేరుతో తెలుగులో రిలీజ్ చేశ-ారు. ఇది భారతదేశపు మొట్టమొదటి మహిళా సూపర్ హీరో మూవీ. ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చిన ఈ సినిమా.. బాక్సాఫీస్ దగ్గర సంచలన విజయం సాధించింది. ప్రపంచ వ్యాప్తంగా రూ.300 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టింది. థియేటర్లలో బ్లాక్ బస్టర్ గా నిలిచిన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలో అలరించడానికి రెడీ అయింది. 'లోకా చాప్టర్ 1: చంద్ర' సినిమా ఆగస్టు 28న థియేటర్లలో విడుదలైంది. అక్టోబర్ 16వ తేదీకి 50 రోజులు పూర్తి చేసుకుంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతుందని నిర్మాతలు ఇటీవలే అధికారికంగా ప్రకటించారు. త్వరలో వస్తుందని చెప్పారు కానీ.. ఎప్పుడు రిలీజ్ చేస్తారనేది అనౌన్స్ చేయలేదు. అయితే సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న వార్తలను బట్టి అక్టోబర్ 23వ తేదీ నుంచి ఈ చిత్రం ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతుందని తెలుస్తోంది. ఇటీవల కాలంలో ఎంత పెద్ద సినిమా అయినా నెల తిరక్కుండానే ఓటీటీలోకి వచ్చేస్తోంది. 'లోకా చాప్టర్ 1: చంద్ర' కూడా నాలుగు వారాల్లోనే స్ట్రీమింగ్ కానుందని వార్తలు వచ్చాయి. వీటిని మేకర్స్ ఖండించారు. డిజిటల్ రిలీజ్ కి అంత తొందరేమీ లేదని సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. అయితే ఇప్పుడు ఏడు వారాల తర్వాత ఓటీటీలోకి రావడానికి రెడీ అవుతోందని టాక్ వినిపిస్తోంది. మలయాళంతో పాటుగా తెలుగు, తమిళం, కన్నడ భాషల్లోనూ స్ట్రీమింగ్ చేసే అవకాశం ఉంది. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన చేస్తారేమో చూడాలి.

# 'స్పిరిట్' కోసం సందీప్ మాస్టర్ స్కెచ్..




సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రభాస్ నటిస్తున్న 'స్పిరిట్' పై భారీ అంచనాలు ఉన్నాయి. 'అర్జున్ రెడ్డి', 'యానిమల్' వంటి బ్లాక్‌బస్టర్ల తర్వాత వంగకి ఇది మరో పాన్-ఇండియా ప్రాజెక్ట్. ఈ చిత్రానికి ఏకంగా 20 మంది అసిస్టెంట్ డైరెక్టర్లు పనిచేయడం విశేషం. వీరిలో త్రివిక్రమ్ కుమారుడు రిషి మనోజ్, రవితేజ తనయుడు మహదన్ కూడా ఉన్నారు. షూటింగ్ ప్రారంభానికి ముందే 70% మ్యూజిక్ పూర్తయింది. పోలీస్ ఆఫీసర్‌గా ప్రభాస్ కనిపించే ఈ సినిమా ఈ నెల చివర్లో సెట్స్ మీదికి వెళ్లనుంది. భారత సినీ పరిశ్రమలో తాజా జనరేషన్‌లో తనదైన ముద్ర వేసుకున్న దర్శకుల్లో సందీప్ రెడ్డి వంగా పేరు ముందుంటుంది. తొలి సినిమా 'అర్జున్ రెడ్డి'తోనే సెన్సేషన్‌గా నిలిచిన సందీప్ బాలీవుడ్‌లో 'కబీర్‌సింగ్'తో బోల్డ్ ప్రెజెంటేషన్‌తో సంచలనంగా మారాడు. ఇక రణ్‌బీర్ కపూర్‌తో ఆయన తీసిన 'యానిమల్' బ్లాక్‌బస్టర్ సాధించి ఆయన రేంజ్‌ని మరింత పెంచేసింది. ఇవన్నీ సందీప్ సిగ్నేచర్ మేకింగ్‌కు నిదర్శనాలు. అతని సినిమాల కథలు ఎంత ఇంటెన్స్‌గా ఉంటాయో, భావోద్వేగాలు ఎంత హార్డ్‌గా ఉంటాయో ప్రేక్షకులకి బాగా తెలుసు. ముఖ్యంగా మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాత్రల డిజైన్, భావోద్వేగాల పీక్ ట్రీట్‌మెంట్ అన్నీ సందీప్ సినిమాలను పాన్ ఇండియా లెవెల్‌లో డిస్కషన్ పాయింట్‌గా మార్చేస్తుంది. ఇప్పుడు ఆయన దర్శకత్వంలో రూపొందుతున్న 'స్పిరిట్' కూడా అలాంటి సెన్సేషన్ అవుతుందనే అంచనాలు ఇండస్ట్రీలో భారీగా ఉన్నాయి. 'స్పిరిట్' షూటింగ్‌ను రికార్డ్ వేగంతో పూర్తి చేయాలనే టార్గెట్‌తో ఈసారి సందీప్ రెడ్డి భారీ టీమ్‌తో సెట్స్ ఎక్కబోతున్నాడు. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రానికి ఏకంగా 20 మంది అసిస్టెంట్ డైరెక్టర్లు పనిచేస్తున్నారు. వీరిలో ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కుమారుడు రిషి మనోజ్, నటుడు రవితేజ తనయుడు మహదన్ కూడా ఉన్నారు. ఇండస్ట్రీలో కొత్త టాలెంట్‌కు అవకాశం ఇచ్చే విషయంలో సందీప్ ఎప్పుడూ ముందుంటాడని చెప్పడానికి ఇది మరో ఉదాహరణ. సాధారణంగా సందీప్ సినిమాలను ప్రారంభించడానికి కొంత సమయం తీసుకుంటాడు. కానీ షూట్ మొదలైన వెంటనే వేగం పెంచి వీలైనంత త్వరగా కంప్లీట్ చేసే నైపుణ్యం అతడికి ఉంది. 'యానిమల్' సినిమాను కూడా సుమారు 100 రోజుల్లోనే పూర్తిచేసిన విషయం తెలిసిందే. అదే పద్ధతిని 'స్పిరిట్'లో కొనసాగించేందుకు పెద్ద టీమ్‌ను సిద్ధం చేసేశాడు. సందీప్ సినిమాల్లో మ్యూజిక్ ఎంత క్రూషియల్ రోల్ పోషిస్తుందో ప్రేక్షకులకు బాగా తెలుసు. తీవ్రమైన ఎమోషన్‌తో కూడిన సీన్లలో బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అతని స్టైల్‌కి హాల్‌మార్క్. ఇదే ఫ్లోలో 'స్పిరిట్' సినిమాకి సంబంధించి అప్పుడే 70శాతం మ్యూజిక్ పనులు పూర్తయ్యాయి. షూటింగ్ సెట్స్‌లోనే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్లే చేస్తూ సీన్లను షూట్ చేయడం సందీప్ స్టైల్, అది ఈ చిత్రంలో కూడా కొనసాగనుంది. ఇప్పటికే విడుదలైన అనౌన్స్‌మెంట్ వీడియోకు వచ్చిన స్పందన చూస్తే ప్రేక్షకుల్లో అంచనాలు ఎంత ఉన్నాయో అర్థమవుతుంది. స్పిరిట్‌పై భారీ హైప్ ఉండటానికి మరో ప్రధాన కారణం ప్రభాస్ . బాహుబలితో పాన్-ఇండియా స్టార్‌డమ్ సంపాదించిన ప్రభాస్ ఆ తర్వాత వచ్చిన సలార్, కల్కి చిత్రాలతో బ్లాక్‌బస్టర్లు అందుకున్నాడు. ఇలాంటి సక్సెస్ జోష్‌లో ఉన్న ప్రభాస్, సందీప్ రెడ్డి వంగాల కాంబినేషన్ అంటే బాక్సాఫీస్ వద్ద ఎలాంటి తుపాన్ సృష్టిస్తుందోనని ఇండస్ట్రీ మొత్తం ఎదురు చూస్తోంది. స్పిరిట్‌లో ప్రభాస్ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నాడు. వివేక్ ఒబెరాయ్, ప్రకాష్ రాజ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# 'అఖండ 2'నుంచి ఫస్ట్ సింగిల్..




బాలకృష్ణ%-%బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న 'అఖండ 2 : తాండవం'పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. శివతాండవం లుక్‌తో వచ్చిన ఫస్ట్ లుక్, పవర్‌ఫుల్ టీజర్ సినిమాపై క్రేజ్‌ను మరింత పెంచాయి. తాజాగా ముంబయిలో జరిగిన గ్రాండ్ ఈవెంట్‌లో ఫస్ట్ సింగిల్‌ను విడుదల చేశారు. తమన్ కంపోజ్ చేసిన ఈ పాట మాస్ వైబ్‌తో ఉన్నట్లు అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు. 'సింహా', 'లెజెండ్', 'అఖండ' తర్వాత మరోసారి బాలయ్య%-%బోయపాటి కాంబో భారీ హిట్ ఇవ్వబోతోందన్న నమ్మకం మరింత పెరిగింది. నందమూరి నటసింహం బాలకృష్ణ పేరు వినగానే వచ్చే ఎలక్ట్రిక్ జోష్%% మాస్ వైబ్%% పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్, రక్తం మరిగించే డైలాగులే గుర్తుకొస్తాయి. తెలుగు సినీ ఇండస్ట్రీలో ఎంతో మంది స్టార్ హీరోలున్నా బాలయ్య లాంటి మాస్ ఇమేజ్ మరొకరికి లేదంటే అతిశయోక్తి ఉండదేమో. ప్రత్యేకమైన డైలాగ్ డెలివరీ, రౌద్ర నృసింహం లాంటి స్క్రీన్ ప్రెజెన్స్, మాస్ పంథాలో బోయపాటి శ్రీను చూపే దుమ్ము రేపే ట్రీట్ ఈ రెండు శక్తులు కలిసినపుడు వచ్చే తుఫాన్ మామూలుగా ఉండదు. అదే కాంబినేషన్ ఇప్పుడు మరోసారి ప్రేక్షకుల్లో అంచనాలను ఆకాశానికి తీసుకెళ్తూ ' అఖండ 2 : తాండవం' మూవీకి తెరపైకి తెచ్చేందుకు సిద్ధంగా ఉంది. 2021లో వచ్చిన 'అఖండ' బాక్సాఫీస్ వద్ద చేసిన హవా మామూలుగా లేదు. ఆ సినిమాతో బాలయ్య తిరిగి మాస్ అవతారాన్ని పీక్స్‌కి తీసుకెళ్లగా బోయపాటి కూడా తన కెరీర్‌లోనే ఒక పెద్ద మైలురాయిని అందుకున్నాడు. అలాంటి విజయానికి సీక్వెల్ వస్తోంది అన్న వార్తే అభిమానుల్లో ఉత్సాహం పుట్టించింది. ఫస్ట్ లుక్‌లో శివతాండవం చేస్తున్నట్లుగా కనిపించిన బాలకృష్ణ లుక్ అభిమానులను మంత్ర ముగ్ధులను చేయగా, టీజర్ విడుదలైన రోజే సోషల్ మీడియా మొత్తం "అఖండ తిరిగి వచ్చాడు" హోరెత్తిపోయింది. తమన్ ఇచ్చిన బ్లాస్టింగ్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, బోయపాటి స్టైల్‌కు తగ్గట్టే మాస్ విజువల్స్ కలిసి టీజర్‌కి రికార్డు సాయిలో వ్యూస్ వచ్చాయి. ఇప్పటివరకు గ్లింప్స్, టీజర్‌తోనే హైప్ ఆకాశాన్నంటుతున్న ఈ మూవీకి సంబంధించి తాజాగా ముంబయిలో గ్రాండ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌లో అభిమానుల సందడి మధ్య 'అఖండ 2' ఫస్ట్ సింగిల్‌ను విడుదల చేశారు. 'అఖండ'తో బోయపాటి%-%బాలయ్య కాంబినేషన్‌కి దేశవ్యాప్తంగా క్రేజ్ రావడంతో మేకర్స్ ఈసారి ప్రమోషన్లను పాన్ ఇండియా రేంజ్‌లో ప్లాన్ చేశారు. ఈ నేపథ్యంలోనే శుక్రవారం ముంబయిలో నిర్వహించిన ఈవెంట్లో ఫస్ట్ సింగిల్ సాంగ్‌ని విడుదల చేశారు. 'అఖండ తాండవం' అంటూ సాగే సాంగ్ గూస్‌బంప్స్ తెప్పిస్తోంది. తమన్ మ్యూజిక్, బాలయ్య నట విశ్వరూపం గురించి ఎంత చెప్పినా తక్కువే అనిపిస్తోంది. అలాగే ఈ సాంగ్‌లో మేకింగ్ విజువల్స్ కూడా యాడ్ చేశారు. 'డాకు మహారాజ్'తో సంక్రాంతికి బాక్సాఫీస్‌ను కొల్లగొట్టిన నందమూరి బాలకృష్ణ ఇప్పుడు 'అఖండ 2'లో రుద్రావతారంలో కనిపించబోతున్నాడనే టాక్ అభిమానుల్లో జోష్ నింపుతోంది. ఇప్పటికే 'సింహా', 'లెజెండ్', 'అఖండ' హ్యాట్రిక్ హిట్ కాంబినేషన్‌గా ముద్రపడిన బాలయ్య-బోయపాటి ఈసారి మరింత మాస్ మోత మోగించేందుకు సిద్ధమవుతున్నారు. ఆధ్యాత్మికత, సనాతన ధర్మం వంటి అంశాల కలయికతో తెరకెక్కిన ఈ చిత్రంపై పాన్ ఇండియా ప్రేక్షకులు కూడా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఫస్ట్ సింగిల్ విడుదలతో సినిమాపై హైప్ మరింత పెరిగిపోయింది. కథ, బాలయ్య లుక్, తమన్ మ్యూజిక్, బోయపాటి మార్క్ స్క్రీన్‌ప్లే ఇవన్నీ కలిపి ఈసారి 'అఖండ'కు మించి భారీ విజయాన్ని అందించబోతున్నాయని టాక్.

# భాగ్యశ్రీ బ్యాడ్‌లక్ కంటిన్యూ...



భాగ్యశ్రీ బోర్సే టాలీవుడ్‌లో వరుసగా సినిమాలు చేస్తూ గుర్తింపు సంపాదించుకుంది. 'మిస్టర్ బచ్చన్', 'కింగ్‌డమ్' తర్వాత తాజాగా ఆమె నటించిన మూడో చిత్రం 'కాంత' విడుదలైంది. దుల్కర్ సల్మాన్, సముతిరకని లాంటి శక్తివంతమైన నటుల సరసన భాగ్యశ్రీ అద్భుతంగా నటించిందని ప్రేక్షకులు ప్రశంసించారు. అలనాటి నటి సావిత్రిని తలపించేలా ఆమె నటన ఆకట్టుకున్నా, సినిమా మాత్రం కమర్షియల్‌గా బలహీనంగా నిలిచింది. వరుస ఫలితాలతో భాగ్యశ్రీకి ఇంకా సరైన హిట్ దొరకలేదని వర్గాలు చెబుతున్నాయి. ఇప్పుడు ఆమె ఆశలన్నీ రామ్ పోతినేని హీరోగా వచ్చే 'ఆంధ్ర కింగ్ తాలుకా' మీదే ఉన్నాయి. 'మిస్టర్ బచ్చన్'తో టాలీవుడ్‌కు పరిచయమైన అందాల రాశి భాగ్యశ్రీ బోర్సే ఆ సినిమా ఫ్లాప్ అయినా తన అందచందాలతో ప్రేక్షకుల్ని బాగానే ఆకట్టుకుంది. తొలి సినిమానే పెద్ద బ్యానర్, పెద్ద హీరోతో వచ్చిన ఈ భామ, కేవలం అందంతోనే కాదు, స్క్రీన్‌పై కనిపించే ఎనర్జీతో, డాన్స్‌లో చూపించిన గ్లామర్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆపై విజయ్ దేవరకొండతో నటించిన రెండో చిత్రం 'కింగ్‌డమ్'లో నటన పరంగా ఆకట్టుకుందని ఆడియన్స్ అభినందించారు. వరుసగా రెండు సినిమాలకి కమర్షియల్‌గా సాధారణ ఫలితాలే వచ్చినా భాగ్యశ్రీపై మాత్రం ప్రేక్షకుల్లో మంచి అభిప్రాయం ఏర్పడింది. ఇక ఈ బ్యూటీ నటించిన మూడో చిత్రం 'కాంత' శుక్రవారం (నవంబర్ 14) విడుదలైంది. ఈ సినిమా ఆమె సైన్ చేసిన మొదటి ప్రాజెక్ట్ కావడం విశేషం. 1950 నేపథ్యంలోని ఈ కథలో 'కుమారి' పాత్రకు డైరెక్టర్ సెల్వమణి సెల్వరాజ్ ఆమెను ప్రత్యేకంగా ఎంపిక చేశారు. నిర్మాతల్లో ఒకరైన రానా దగ్గుబాటి రానా అయితే దుల్కర్ సల్మాన్ పక్కన భాగ్యశ్రీ సెట్ అవుతుందా.. నటన పరంగా నిలబడుతుందా? అని సందేహపడ్డాడట. కానీ సినిమా చూసిన తర్వాత ఆ అనుమానాలు పూర్తిగా తుడిచిపోయాయి. 'కాంత' చిత్రంలో భాగ్యశ్రీ నటనను చూసి చాలామంది ఆమెను అలనాటి నటి సావిత్రితో పోలుస్తున్నారు. ఆమె కళ్లలో కనిపించిన భావోద్వేగం, ఎక్స్‌ప్రెషన్స్, నాజూకైన అందాలు ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నాయి.

# పాస్‌పోర్టులు పంచుతోన్న జక్కన్న...




రాజమౌళి, మహేష్ బాబు కాంబినేషన్‌లో వస్తున్న పాన్ వరల్డ్ మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. నవంబర్ 15న రామోజీ ఫిల్మ్ సిటీలో జరగబోయే 'గ్లోబ్ ట్రోటర్' ఈవెంట్‌కు రాజమౌళి కొత్త కాన్సెప్ట్ తెచ్చాడు. సాధారణ పాస్‌ల స్థానంలో అసలు పాస్‌పోర్ట్‌లా కనిపించేలా ప్రత్యేక పాస్‌పోర్ట్ ఎంట్రీ బుక్స్ ఇవ్వడం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పసుపు రంగు కవర్, ఈవెంట్ వివరాలు, మ్యాప్, క్యూఆర్ కోడ్‌తో డిజైన్ చేసిన ఈ పాస్‌పోర్ట్ అభిమానులను ఆకట్టుకుంటోంది. ఈ సినిమా పాన్-వరల్డ్ ప్రమోషన్స్‌తో ఇండియన్ సినిమాకు కొత్త బెంచ్‌మార్క్ సెట్ చేయనుందని అంచనాలున్నాయి. 'బాహుబలి', 'ఆర్‌ఆర్‌ఆర్'తో ప్రపంచ సినిమా వేదికపై భారత సినిమా ప్రతిష్టని పెంచిన దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి పై ఎప్పటికప్పుడు సినీ ప్రేక్షకులని సర్‌ప్రైజ్ చేస్తూనే ఉంటాడు. సూపర్‌స్టార్ మహేశ్‌బాబు హీరోగా, ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలతో ఆయన తెరకెక్కిస్తోన్న మూవీపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. స్ స్ ఎం బి 29', 'గ్లోబ్ ట్రాటర్' వంటి వర్కింగ్ టైటిల్స్ తో పిలవబడుతున్న ఈ సినిమా ప్రమోషన్స్ ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఇప్పటికే 'కుంభ', 'మందాకిని' పాత్రలను పోస్టర్లతో పరిచయం చేసిన రాజమౌళి.. ఫ్యాన్స్ అడక్కుండానే 'సంచారీ' అనే ప్రచార గీతాన్ని విడుదల చేసి సర్‌ప్రైజ్ ఇచ్చాడు. ఈ చిత్రాన్ని ప్రపంచానికి పరిచయం చేసేందుకు నవంబర్ 15న రామోజీ ఫిల్మ్ సిటీలో గ్లోబ్ ట్రోటర్ ఈవెంట్ నిర్వహిస్తున్నారు. దీని కోసం భారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ ఈవెంట్‌కి సంబంధించి రాజమౌళి గురువారం ఓ వీడియో రిలీజ్ చేశారు. ఈవెంట్ నిబంధనలు, ఎవరు రావాలి, పోలీసులు విధించిన కండిషన్లు, రూట్ మ్యాప్ సహా అన్ని వివరాలను ఆయన వెల్లడించారు. 'గ్లోబ్ ట్రోటర్' ఈవెంట్‌కి పాసులు ఉన్నవారే రావాలని రాజమౌళి చెప్పగా.. తాజాగా ఆ ఎంట్రీ పాస్ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. దాన్ని చూస్తే ఎవరూ పాస్ అనుకోరు. పాస్‌పోర్ట్‌లా కనిపించే ప్రత్యేక 'గ్లోబ్ ట్రోటర్' ఎంట్రీ పాస్ తయారు చేయించాడు జక్కన్న.

# బాలీవుడ్‌కి బుచ్చిబాబు..



'ఉప్పెన' దర్శకుడు బుచ్చిబాబు సానా ప్రస్తుతం రామ్ చరణ్‌తో 'పెద్ది' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీపై భారీ అంచనాలు నెలకొన్న నేపథ్యంలో, బాలీవుడ్ బాద్‌షా షారుఖ్‌ఖాన్ కూడా బుచ్చిపై దృష్టి సారించినట్లు సమాచారం. 'జవాన్'తో అట్లీ ఇచ్చిన సక్సెస్ చూసిన %హా=ఖ% మరోసారి సౌత్ దర్శకుడితో పని చేయాలని భావిస్తున్నాడు. మైత్రి మూవీ మేకర్స్ తో కలిసి బుచ్చిబాబు కథను షారుఖ్‌కి వినిపించగా ఆయన కూడా ఆసక్తి చూపుతున్నారని ముంబై వర్గాల టాక్. 'పెద్ది' తర్వాత ఈ కాంబో త్వరలో ఫైనల్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ శిష్యుడిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి 'ఉప్పెన'తో తొలి సినిమాతోనే బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని అందుకున్నాడు బుచ్చిబాబు సానా. ఆ దెబ్బతో తన రెండో చిత్రమే మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్‌తో తీసే లక్కీ ఛాన్స్ కొట్టేశాడు. కథనం, భావోద్వేగాల్ని అద్భుతంగా పండించే దర్శకుడిగా బుచ్చి తొలి సినిమాతోనే తన మార్క్ చూపించాడు. ఇక రామ్ చరణ్, జాన్వీ కపూర్ జంటగా తెరకెక్కుతున్న భారీ పీరియాడిక్ డ్రామా 'పెద్ది'కి రెహమాన్ సంగీతం, భారీ బడ్జెట్, స్టార్ క్యాస్టింగ్ అన్నీ కలిసి అంచనాలను ఆకాశానికెత్తాయి. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్, పోస్టర్లు, తాజాగా వచ్చిన 'చికిరి' సాంగ్ సోషల్ మీడియాలో సెన్సేషన్‌గా మారాయి. డిసెంబర్‌లో రాబోయే మరో డ్యూయెట్ సాంగ్ కూడా సినిమా మీద బజ్‌ను మరింత పెంచబోతుందనే టాక్ ఉంది. మొత్తానికి 'పెద్ది' బుచ్చిబాబు కెరీర్‌ను మరో లెవెల్‌కు తీసుకెళ్లే ప్రాజెక్ట్‌గా ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి.

Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at Crime Counter Office, Opp Parivarthana school, Narasaraopate Road, Sattenapalle, AP. 522403. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com